# మేలుకోలు పాటా

మేలుకో సుగుణాల వాలా జానకి లోల భక్త పాలా నిద్రమేలుకో గ

వాలాయముగ మమ్ము పాలించు వేళాయె వైకుంఠ వాసుడా మేలుకో.

భేరీ మృదంగాది భీషణ రవములు బోరు కొలుప సాగెమేలుకో

తీరైన కస్తూరి తిలకము జారెను తీర్చిదిద్దవలె మేలుకో

తారలూ తెల్లనై తెల్లవారెనదె వారి జాక్షయిక్ష మేలుకో

తీరైన ముత్యాల హారమువలె దీపతేజము గన్పట్టె మేలుకో

తూరుపునను మంచి తీరుగ రవికాంతి చేరివికంచ సాగి మేలుకో

కారుణ్య సాగర కమనీయ కటిసూత్ర హారమకుటధార మేలుకో

భరతుడు మీపాద భక్తుడు శ్రీమించు పాదుకలను తెచ్చె మేలుకో

వరదుడవె నీవు ధరణిజ గూడి ఈ ధర నేలుదువు గాని మేలుకో

. స్థిరముగ భద్రాద్రి పురమున వెలసిన శ్రీరఘు నాయక మేలుకో

నరశింహ దాసుని అరలేక రక్షించు పరమపావన నిద్రమేలుకో

(మేలుకో సుగుణాల వాలా జానకి లోల భక్త పాలా నిద్రమేలుకో

వాలాయముగ మమ్ము పాలించు వేళాయె వైకుంఠ వాసుడా మేలుకో.)